TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక :127 prajadivvs57@gmail. com శుక్రవారం 6, మార్చి 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...



2

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

కడియం విచారణ పూర్తి..

దానం విచారణ 7కు వాయిదా



2

## తెలంగాణలో భారీ వర్షాలు

18 లేదా 19 తర్వాత వానలు

వాతావరణ శాఖ హెచ్చరికలు



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

### కాంగ్రెస్ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

- ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని స్వతంత్ర అభ్యర్థి
- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మిగతా 2 లో

## తగ్గేదే లేదంటున్న ఇరాన్

### ఇజ్రాయిల్, అమెరికాకు దీటుగా జవాబు

మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్

చైనా సహకారంతోనే అంటూ అంతర్జాతీయ కథనాలు



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వ లు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న వి ధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు.

### అమెరికా కోసం భారత నావికాదళం



- అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్
- వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

## నేటి నుంచి పల్లెల్లో 'ప్రజాపాలన' పండుగ

10 రోజుల పాటు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్ ● ఉత్తమ సేవలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు 2



## కర్రలు కూలి

ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

టోలిచౌకీలో కూలిన భవనం

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఏపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



2

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు.

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

- హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం
- అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి
- తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

2





## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన

మూసీ పునరుద్ధరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నాగోల్ సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతాలను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితర నేతలతో కలిసి ఆయన పరిశీలించారు.

- 'తెలంగాణ ఫస్ట్' నినాదంతో ముందుకు..
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- లిక్కర్ కేసు కొట్టేయడంతో శ్రీవారి సేవలో..



## త్వరలో కొత్త రాజకీయ పార్టీ

2



# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి.. దానం విచారణ 7కు వాయిదా**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూ-ర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# నేటి నుంచి 'ప్రజాపాలన'

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ నేటి నుంచి సరికొత్త దశకు చేరుకోనుంది. ఈ నెల 6 నుంచి 15 వరకు పది రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్యం, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా 'నోడల్ సెల్'ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ క్షేత్రస్థాయి పురోగతిపై నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేపు (మార్చి 6న) ఉమ్మడి జిల్లాల స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల అధ్యక్షతన సన్నాహక సమావేశాలు నిర్వహించి, కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ 10 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పత్రాలు మరియు పురస్కారాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వంటి అంశాలకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.


# ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

నగరంలోని టోలిచౌకీలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఐదంస్తుతల భవనం నుంచి పడి పలువురు కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్.. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు పైనుంచి కిందకు పడిపోయారు. దాంతో ముగ్గురు అడికక్కడే మృతిచెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. టోలిచౌకీలో జరిగిన ప్రమాదానికి సంబంధించి బిల్డింగ్‌కి జీం2 మాత్రమే పర్మిషన్ ఉన్నట్టుగా గుర్తించారు. ఈ విషయంపై షేక్ పేట్ ఎమ్మార్వో స్పందించారు. 'మిగతా ఫ్లోర్లకు పర్మిషన్ లేనందున బిల్డింగ్‌ని సీజ్ చేయబోతున్నాం. ఇద్దరు ఇక్కడికి ఇక్కడే మృతి చెందారు. ఇంకొకరు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మొత్తం ముగ్గురు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఓలివ్ హాస్పిటల్‌లో చేర్చాం. మృతి చెందిన మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించాం' అని తెలిపారు.

# భర్త మృతిని తట్టుకోలేక భార్య మృతి

**4 గంటల వ్యవధిలోనే దంపతుల కన్నుమూత**

జగిత్యాల జిల్లాలో హృదయాన్ని కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆయన తల్లిదండ్రులు చుక్కరెడ్డి, శంకరవ్వ కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కన్నుమూశారు. సమాచారం ప్రకారం చుక్కరెడ్డి అనారోగ్యంతో బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేక ఆయన భార్య శంకరవ్వ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ విషాదంతో తీవ్రంగా కలత చెందిన ఆమె అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కన్నుమూశారు. నాలుగు గంటల వ్యవధిలోనే దంపతులు ఇద్దరూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా కుమారుడు సత్తిరెడ్డి నాలుగు రోజుల క్రితమే వ్యవసాయ విజ్ఞాన యాత్రకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనతో మద్దులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ము-ంగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.



**చివరి రోజు కోలాహలం**

కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

**హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం**

**అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి**

**తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు**



, **హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

:తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.



# తెలంగాణలో భారీ వర్షాలు

- మార్చి 18 లేదా 19 తర్వాత భారీ వానలు
- అప్పటి వరకు తప్పని భానుడి భగభగలు
- వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో వాతావరణం అనూహ్యంగా మారనుంది. మార్చి మధ్య వరకు భానుడి భగభగలు కొనసాగనుండగా.. ఆ తర్వాత అకాల వర్షాలు పలకరించనున్నాయని వాతావరణ శాఖ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ముదిరిపోతున్నాయి. మార్చి 18వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకు చేరవచ్చు. హైదరాబాద్ నగరంలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుంచి 37 డిగ్రీల మధ్య నమోదు కానున్నాయి. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ప్రజలు అనవసరంగా బయటకు రాకూడదని.. ముఖ్యంగా వృద్ధులు , చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తూ మార్చి 18 లేదా 19వ తేదీ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈసారి కురిసే వర్షాలు గత ఫిబ్రవరిలో వచ్చిన వానల కంటే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట కోత దశలో ఉన్న రైతులు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది తెలంగాణలో వాతావరణ మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిబ్రవరి రెండో వారం నుంచే వేసవి ఛాయలు మొదలవ్వడం, మళ్లీ నెలాఖరులో అకాల వర్షాలు ముంచెత్తడం దీనికి నిదర్శనం. ఈ ఏడాది ఎల్–నినో ప్రభావం వల్ల సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేశారు. ఎండల వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా నిమ్మరసం, కొబ్బరి నీళ్ల వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# వేములవాడలో వైభవంగా శివకళ్యాణ మహోత్సవాలు..

**- ఐదు రోజుల పాటు రాజన్న సేవలో భక్తులు!**



**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ /మార్చి 05 ప్రజా దివాస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివకళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో, ఈ ఏడాది స్వామివారి కళ్యాణ వేడుకలను ఆలయ అర్చకులు మరియు వేద పండితులు శాస్త్రోక్తంగా ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం మరియు చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ఐదు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగే ఈ మహోత్సవాలలో భాగంగా, ఈ నెల శుక్రవారం నాడు ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.వార్షిక ఉత్సవాల క్రమంలో ఆదివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం కనుల పండువగా జరగనుంది. అనంతరం సోమవారం నాడు అవబృతం మరియు ఏకాదశ ఆవరణలతో ఈ శివకళ్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ఆలయ ఈవో ఎల్. రమాదేవి యాగశాలను సందర్శించి, వేడుకల నిర్వహణపై అర్చకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయ మర్యాదల ప్రకారం వేద పండితులకు వర్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాజన్న క్షేత్రంలో మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుకలతో వేములవాడ పరిసర ప్రాంతాల్లో భక్తి పారవశ్యం వెల్లివిరుస్తోంది.

# వేములవాడలో లోకకళ్యాణం.. రేపే శ్రీరాజరాజేశ్వరుని శివ కళ్యాణ మహోత్సవం





**రాజన్న సిరిసిల్ల వేములవాడ మార్చి 05 ప్రజా దివాస్** వేములవాడ భీమేశ్వర స్వామివారి దేవస్థానంలో శివ కళ్యాణ మహోత్సవానికి రంగం సిద్ధమైంది. ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించే ఈ వేడుకను దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివస్తారు. రేపు శుక్రవారం రోజున ఈ మహోత్తర ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఆలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు శివార్చన వేదికపై ఈ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. లోకకళ్యాణార్థం జరిగే ఈ వేడుకను కళ్లారా వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులందరూ ఈ మహోత్సవానికి విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ యంత్రాంగం కోరుతోంది.

# లాడ్జిల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక

**- మైనర్లకు గదులు ఇస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ కీలక ఆదేశాలు**

**- రాజన్న క్షేత్రంలో నిఘా నీడ..**

**లాడ్జిల్లో సీసీ కెమెరాలు, మద్యపాన నిషేధం తప్పనిసరి!**

**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ/మార్చి 05 ప్రజా దివాస్** వేములవాడ పట్టణ పరిధిలోని లాడ్జిలు మరియు వసతి గృహాల నిర్వాహకులతో టౌన్ పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని శాంతిభద్రతల పరిరక్షణ మరియు భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి లాడ్జిలో అతిథుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. గదులు అద్దెకు తీసుకునే వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ప్రతులను భద్రపరచాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లలోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా చట్టబద్ధమైన సంరక్షకులు



లేకుండా గదులు కేటాయించకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ప్రతి లాడ్జి ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, రికార్డింగ్‌ను నిర్ణీత కాలం పాటు భద్రపరచాలని తెలిపారు. లాడ్జి గదుల్లో మరియు ప్రాంగణంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని, దీనికి సంబంధించిన బోర్డులను భక్తులకు కనిపించేలా ప్రదర్శించాలని పేర్కొన్నారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

# అన్నపూర్ణ ఫౌండేషన్కు నారి కీర్తి అవార్డు ప్రధానం



**ముస్తాబాద్/ మార్చ్ 5 ప్రజా దివాస్** రాజల్లా సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి కి 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ భాష సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితి కళావేదిక హైదరాబాద్ రవీంద్రభారతిలో అన్నపూర్ణ ఫౌండేషన్ కు నారి కీర్తి అవార్డు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలందరికీ సహకారం తో నేడు అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని అన్నారు

# విద్యార్థినులు,మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**-సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు.**

**- ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో యాక్ట్ /లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాలు.**

**- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై ఫిబ్రవరి నెలలో 04 కేసులు,06 పెట్టి కేసులు నమోదు.**

**-మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 5 ప్రజా దివాస్** విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఫిబ్రవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 04 ఖీ×=లు,06 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... .విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రవత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విద్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు.



# వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్..

**శుభాకాంక్షలు తెలిపిన ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల వేములవాడ/ మార్చి 04 ప్రజా దివాస్** తెలంగాణ కాంగ్రెస్ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వేం నరేందర్ రెడ్డి, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన న్యాయకోవిదులు అభిషేక్ మను సింఘ్వీని రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ అధిష్టానం తీసుకున్న నిర్ణయం సరైనదని పేర్కొన్నారు. వీరిద్దరి ఎంపికతో పార్లమెంటులో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో వీరి సేవలు ఎంతో కీలకం కానున్నాయని పేర్కొంటూ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఈ నెల 7వ తేదీన న్యాయ నిర్మాణ్ భవన్ కు శంకుస్థాపన

**- అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 5 ప్రజా దివాస్** జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు



# మహాత్మ జయోతి బాపూలే

## గ్రంథాలయం ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు.




**ముస్తాబాద్ / మార్చి 5 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో 08-03-2026 ఆదివారం రోజన మహాత్మజ్యోతిబాపూలే గ్రంథాలయం వ్యవస్థాపకులు మార్వాడి గంగరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే గ్రంథాలయం ముందు ముగ్గుల పోటీలు ఉదయం 10-00 గంటలకు నిర్వహించబడును ముగ్గుల పోటీల్లో పాల్గొని మహిళలు పేర్లు నమోదు చేసుకోగలరు మార్వాడి గంగారాజ్ 9948640096. కనమేని పెంటారెడ్డి 9959267315 పెద్దూరి శ్రావణ్ కుమార్ 9640671193 నంబర్లలో పేరు నమోదు చేసుకోనగలరు ముగ్గులకు కావాల్సిన కలర్స్ ఖర్చులు గ్రంధాలయ కమిటీ భరిస్తుందని తెలిపారుప్రథమ బహుమతి 1500=00 రూ॥ల పట్టుచీర ద్వితీయ బహుమతి 1000=00 రూ॥ల పట్టుచీర పోటీలలో పాల్గొన్న మహిళలందరికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయబడును నిర్వహుకులు కనమేని పెంటరెడ్డి (ఛైర్మన్) పెద్దూరి శ్రావణ్ కుమార్ వైస్ ఛైర్మన్ పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్, ట్రాకర్ సీజ్,

### రిమాండ్ కు తరలింపు..

**ప్రకటన విడుదల చేసిన ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం /మార్చి 05 ప్రజా దివాస్** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆలకుంట రాజు, తండ్రి రాములు వయసు 41 సంవత్సరాలు, కులం వడ్డెర గ్రామం తిమ్మాపూర్ అను నతని ట్రాకర్ ను ఈ రోజున పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన ఆలకుంట రాజు ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్కు పంపనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

# క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 5 ప్రజా దివాస్**

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఆవిష్కరించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణా రాష్ట్రం లోని వివిధ క్రీడల పాఠశాలలు: హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరంలో 4.వ తరగతిలో ఆసక్తి గల బాలబాలికలు ప్రవేశము లేదా అడ్మిషన్ పొందే వివరాలతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి -

### - స్కూటీపై ఏర్పాట్లు పరిశీలించిన ఈవో రమాదేవి



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వేములవాడ/ మార్చి 05 ప్రజా దివాస్**

వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రేపు శుక్రవారం రోజున ఉదయం 10.30 గంటలకు స్వామివారి శివకళ్యాణం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజన్న ఆలయం పార్కింగ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివార్చన స్టేజ్ వద్ద కళ్యాణ వేదికను సిద్ధం చేశారు. కళ్యాణాన్ని దర్శించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, భోజన వసతి, త్రాగునీరు, నీడ కోసం టెంట్లు, చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రమాదేవి కళ్యాణ వేదికతో పాటు పార్కింగ్ ప్రాంగణం, భక్తులకు భోజనం తయారు చేసే వంటశాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా ఉండేలా అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి స్వయంగా స్కూటీపై పార్కింగ్ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు.ఆమె వెంట ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ కిషన్ రావు, ఏఈఓ జయకుమారి, ఓన్నారం భాస్కర్, కూరగాయల శ్రీనివాస్, వంశీ మోహన్ తదితర ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"

# పకడ్బందీగా అమలు చేయాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి**

**శాఖలకు నిర్దేశించిన పక్కా ప్రణాళిక, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి**

**ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు కార్యక్రమాలు**

**ఈ నెల 12 వ తేదీన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వైద్య అధికారులతో సమావేశం**



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 05 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు.ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. మండల అధికారులు తమ పరిధిలోని హౌసింగ్, పీఆర్, ఆర్ అండ్ బీ, సెస్ ఏఈలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, మండల వైద్యాధికారులు, ఎస్ హెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై చర్చించాలని, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ప్రజాప్రతినిధులను ఆయా కార్యక్రమాలకు ఆహ్వానించి సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 12 వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ ల సర్పంచులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు సభ్యులు, చైర్మెన్లకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న పథకాలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఐదు దశలో కార్యక్రమాలుఏప్రిల్ 2 (మొదటి దశ)గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణఏప్రిల్ 16 (రెండో దశ)మండల స్థాయిలో కార్యక్రమాలుమే 2 (మూడో దశ)నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలుమే 22 (నాలుగో దశ)జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలుజూన్ 2 వ తేదీ (ఐదో దశ)రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. గ్రామ సభ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలో చేపట్టనున్న పనులు, యాక్షన్ ప్లాన్, లక్ష్యాల వివరాలు వెల్లడించారు.వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలుపరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కరణపురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆరోగ్యంవైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అరైవ్ అలైవ్హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

సంక్షేమంఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శిశు భద్రత, రక్షణ -- "డ్రగ్స్‌కు నో చెప్పండి"వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వ్యవసాయంవ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. విద్యవిద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. యువజన, క్రీడలుయువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.మహిళలుమహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. పర్యావరణంఅటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దీన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, డీ టీఓ లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఐడీఓసీలో పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం**




**రాజన్న సిరిసిల్ల, మార్చి -05 ప్రజా దివాస్** పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో తెలంగాణ రాష్ట్రం రెన్యువల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.

మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక

**రాజన్న సిరిసిల్ల మార్చి 5 ప్రజా దివాస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల గారు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎస్ రజిత గారు మాట్లాడుతూ అన్ని వయసుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక చేయడం జరిగిందని, నిర్దేశిత రోజులలో నాలుగు దశలలో నిర్వహించడం జరుగుతుంది. మొదటి దశలో మార్చి 6 నుండి మార్చి 31 వరకు గర్భిణీలకు వృద్ధులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, ఆర్బిఎస్కే బృందాలు, ఇతర వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు , తల్లులకు అందవలసిన పోషకాహారము,వ్యాధినిరోధక టీకాల, అవగాహన కల్పించడంతోపాటు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లపై ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణుల ప్రసూతి స్త్రీ రోగనిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, నేత్ర, కీళ్ల ఎముకల, దంత వైద్య నిపుణులతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని ఆరోగ్య మహిళా దినోత్సవం8 మార్చి సందర్భంగా గర్భాశయ క్యాన్సర్ రాకుండా స్త్రీలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా,2 రెండవ దశ: ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు 30ఏళ్ల పైబడిన వారందరికీ మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు, చెవి ముక్కు గొంతు, నేత్ర వైద్య నిపుణులు, ఇతర వ్యాధుల చికిత్స అందించి మందులు ఇవ్వడం జరుగుతుందని,3 దశలో ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సంక్రమణ వ్యాధులైన క్షయ వ్యాధి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు, వడదెబ్బ నివారణ రక్షణ కొరకు అవగాహన చికిత్స అందజేస్తారని.4 నాలుగవ దశలో 16 మే నుంచి జూన్ 12 వరకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆహార భద్రతలపై పౌష్టికాహారము, చేతులు శుభ్రంగా కడుక్కోవడం అవగాహన మరియు ఆరోగ్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు

